క్లుప్తంగా

ఘనంగా శ్రీకనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పెనుమంట్ర: మండలంలోని జుత్తిగ గ్రామంలో రూ. 35 లక్షలతో నూతనంగా నిర్మించిన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు హోమ, వాస్తు పూజలు నిర్వహించిన అనంతరం నూతనంగా నిర్మించిన భారీ విగ్రహాన్ని, పాత విగ్రహాన్ని పునఃప్రతిష్ఠా కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన కొవ్వూరి సోమభాస్కరరెడ్డి, రామతులసి దంపతులు నిర్వహించగా, సింహ విగ్రహ ప్రతిష్ఠను సత్తి వీర్రెడ్డి ఆదిలక్ష్మిదంపతులు, శిఖర ప్రతిష్ఠను జుత్తిగ సత్యనారాయణ, దుర్గ దంపతులు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

సుందర పట్టణంగా పాలకొల్లు



లాకుల వద్ద వాటర్ ఫౌంటేయిన్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు (క్షీరపురి)ను సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ చెప్పారు. పాలకొల్లు పట్టణంలోని లాకుల వద్ద రూ.28 లక్షలతో నిర్మించిన వాటర్ ఫౌంటేయిన్‌ను గురువారం రాత్రి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. సుమారు రూ.50 లక్షలతో మునిసిపల్ కార్యాలయం వద్ద, తహసీల్దార్ కార్యాలయం వద్ద, యడ్లబజార్ వద్ద వాటర్ ఫౌంటేయిన్‌లు ఏర్పాటుకు పనులు ప్రారంభించినట్లు శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటికే పట్టణంలోని జాతీయ జెండా రంగులతో కూడిన విద్యుత్ దీపాలతో సెంట్రల్ లైటింగ్, పలు కూడళ్లలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే బ్రాడీపేట బైపాస్ రోడ్డు నుంచి యడ్ల బజారు వరకూ విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు డివైడర్లు ఏర్పాటు చేసి పచ్చని మొక్కలు పెంచి ఆధునికీకరణ చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం.మైఖేల్ రాజు, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు ఎంఎస్ వాసు, పార్కి వెంకటరత్నం, పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, డీటీడీసీ బాబు, అడబాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వీల్‌చైర్ బహూకరణ

యలమంచిలి: ఆసుపత్రికి వచ్చే వికలాంగులకు, పెద్ద వయస్సు రోగులకు మెట్లు ఎక్కడం కష్టం కాకూడదని వీల్ చైర్ ఇచ్చారని మేడపాడు ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి పాలకొల్లు శాఖ సభ్యులు గురువారం మేడపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆమె చేతుల మీదుగా వీల్‌చైర్ బహూకరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి పాలకొల్లు శాఖ చైర్మన్ చవ్వాకుల నరేష్ కోశాధికారి వినుకొండ శేషాద్రి, కార్యదర్శి కుంపట్ల రాము సభ్యులు గుప్తాలకు చిరు సత్కారం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, వైఎస్సార్ సీపీ నాయకులు గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, డేగల వెంకటేశ్వరరావు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కొవ్వూరి ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



యాళ్లవానిగరువులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్



నరసాపురంలో జెండా ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ



మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో జెండా ఆవిష్కస్తున్న దృశ్యం



సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

నరసాపురం: గణతంత్ర దినోత్సవాలను పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. గణతంత్రస్ఫూర్తికి అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని నరసాపురం సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ సూచించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన జాతీయ జెండా విష్కరించి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే నరసాపురం డీఎస్పీ కె.మనోహరాచారి తన కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యనారాయణరాజు జెండా ఆవిష్కరించారు. ఐసీటీసీ కౌన్సిలర్ జేసుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎన్ కళాశాలలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, బీజీబీఎస్ మహిళా కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ సూర్యా కళాశాలలో ఘంటశాల బ్రహ్మాజీ, గౌతమి కళాశాలలో చినిమిల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

నరసాపురం మండలంలో

నరసాపురం రూరల్: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఈఓపీఆర్డీ ఆంజనేయశర్మ జెండా విష్కరణచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మైలాబత్తుల సోని ఎంఈవో పిల్లి పుష్ప రాజ్యం పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కె విశ్వనాథ్‌బాబు, వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో వ్యవసాయ శాఖ ఏవో జాన్సన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

సంసిద్ధ్ పాఠశాలలో

పాలకొల్లు రోడ్డులోని సంసిద్ధ్ ఇంటర్నేషన్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పారిశ్రామికవేత్త కెఎస్ఎన్ రాజు, ప్రిన్సిపాల్ వలవల సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యార్థులు జాతీయగీతాలు, నృత్యప్రదర్శనలు, యోగా, కరాటే తదితర ప్రదర్శనలు చేశారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: గణతంత్రదినోత్సవ వేడుకలు గురువారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.అనితాకుమారి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఆర్సీ ఆనంద్ కుమార్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎం.వీరబాబు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ దివ్యభారతి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ పడవల మేరీ, నాయకులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. పాలకొల్లు యాళ్లవానిగరువు గ్రామ సచివాలయం వద్ద జరిగిన 74వ గణతంత్ర దినోత్సవాల్లో ఆనందప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి వి.ప్రవస్, జేఏబీసీ బి శివరామకృష్ణ, జక్కంపూడి రాంబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం.ప్రశాంతి, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సక్కా ఇర్మియారాజు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ ఆదేశాల మేరకు 74వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు కోరాడ శ్రీనివాస్, గాదె వెంకన్న, జోగి వెంకటేశ్వరరావు, చినిమిల్లి గణపతిరావు, శీలం సూరిబాబు, పీటర్‌సన్ చిన్ని, మద్దా చంద్రకళ, శిడగం రమణ, ఖండవల్లి వాసు, ఉప్పె పండు, కోట రత్నరాజు, కెల్లా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో

పాలకొల్లు సెంట్రల్: భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సంఘ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేపాక ప్రవీణ్ భాను, నాళం బాపిరాజు, బొండాడ చినబాబు, చక్కా చిన్నగొల్లబాబు తదితరులు పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ కార్యాలయం గాంధీ భవనం వద్ద యడ్ల శివాజీ, బీజేపీ కార్యాలయం వద్ద కొల్లి నర్సింహమూర్తి, ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

పోడూరులో..

పోడూరు: మండలంలోని కవిటం గ్రామంలో పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్, ప్రముఖ సీనియర్ ఆడిటర్ రాజశేఖర్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కవిటంలోని పెంకుళ్లపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లు, నోట్‌బుక్స్, పెన్నులు తదితర విద్యాసామగ్రి, పాఠశాలకు వంటసామగ్రి అందజేశారు. పోడూరులోని కల్నల్ డీఎస్‌రాజు పాలిటెక్నిక్ కళాశాలకు 2 కంప్యూటర్లు బహూకరించారు. ఇద్దరు పేద మహిళలకు విద్యుత్ మోటార్‌తో కూడిన కుట్టుమిషన్లు అందజేశారు. మెరుగైన హోమియో వైద్యసేవలు అందిస్తున్న సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ పావని, మాణిక్య, డాక్టర్ జనార్ధనరావులను ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

యలమంచిలిలో..

యలమంచిలి: భారత రాజ్యాంగం అమలుతో దేశంలో ఆర్థిక అసమానతలు, కుల వివక్షలకు అతీతంగా దేశ ప్రజలందరికీ సమ హక్కులు లభించాయని తహసీల్దార్ లక్కు నరసింహారావు చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ కార్యదర్శులు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గణతంత్ర వేడకలు నిర్వహించారు.

పెనుగొండలో..

పెనుగొండ: మండలంలో వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాలలో పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ పతాకావిష్కరణ చేయగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఎన్‌సీసీ విద్యార్థులు జాతీయ పతాకానికి గౌరవ వందన చేశారు. పెనుగొండ ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, పంచాయతీ, మండలంలో పంచాయతీ కార్యాలయాల్లోనూ పతాకావిష్కరణ చేశారు.

ఆచంట మండలంలో

ఆచంట మృత్యుంజయ కో ఆపరేటివ్ బ్యాంక్ వద్ద చైర్ పర్సన్ వైట్లశారదా దేవి, పంచాయతీ వద్ద కోట సరోజినీ వెంకటేశ్వరరావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొడమంచిలిలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణలు పతాకావిష్కరణ చేశారు. కరుగోరుమిల్లిలో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, కోడేరులో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు సరేళ్ల శ్రీనివాస్‌లు పతాకావిష్కరణ చేశారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుమంట్ర మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుమంట్ర మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు) జెండా ఎగురవేయగా, జడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. మార్టేరు వ్యవసాయ పరిశోధనాస్థానంలో ఏడీఆర్ ఎం భరత్ లక్ష్మి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు మానుకొండ శ్రీనివాస్, రామభద్రరాజు, డాక్టర్ పీవీ రమణరావు, డాక్టర్ ఎ ఆనందకుమార్ పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపు

పెనుమంట్ర: 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుమంట్ర మండలంలోని వివిధ శాఖలకు చెందిన ఏడుగురుఅధికారులు జిల్లాస్థాయి ఉత్తమ సేవా అవార్డులు, ప్రసంశా పత్రాలు అందుకున్నారు. ఈమేరకు గురువారం జిల్లాకేంద్రం భీమవరంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్, నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ్ చేతులు మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. పెనుమంట్ర మండల అభివృద్ధి అధికారి వారా పూర్ణబాబ్జి, పెనుమంట్ర ఎస్సై బి.సురేంద్రకుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం.మేరీ ఎలిజబెత్, మండల వ్యవసాయ విస్తరణాధికారి నిల్లా సత్యనారాయణ, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కేదాసి లావణ్య, జుత్తిగ గ్రామం ల్యాండ్ సర్వేయర్ కర్రిచెల్లారెడ్డి, నెలమూరు గ్రామ డిజిటల్ అసిస్టెంట్ బి.రవి ఈ అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. అవార్డులు అందుకున్న అధికారులను ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి, పెనుగొండ ఏఎంసీ చైర్ పర్సన్ వెలగల వెంకటరమణ అభినందించారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నరసాపురం మండల హౌసింగ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న ఎంవీ రవీంద్ర ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. భీమవరంలో జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ మురళీ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈయనతో పాటు రెవెన్యూకు చెందిన ఎన్నికల డీటీ కె.నాగదేవి, ఆర్ఐ కృపారాజు, వీఆర్వోలు రమణ, జయరాం, హరినాథ్‌బాబు, కంప్యూటర్ ఆపరేటర్ యర్రంశెట్టి శ్రీనివాసరావు అవార్డులను అందుకున్నారు.

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ పథకాలు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పోడూరులో పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పోడూరు గ్రామంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగ గడిచిన 3 ఏళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో ఆయన ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముందు 7 పాలేల శెట్టి బలిజ సంఘం కమ్యూనిటీ హాలు భవనానికి ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరరావు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ చేకూరి సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, ఎంపీటీసీ సభ్యులు పోడూరి నాగరాజారావు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలా ఏడుకొండలు, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరిబాబు పాల్గొన్నారు.

వ్యాపారికి తోపుడు బండి అందజేత

పాలకొల్లు సెంట్రల్: చిరువ్యాపారం చేసుకునే కాయగూరల వ్యాపారికి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ చేయూతనందించారు. గురువారం యడ్ల తాతాజీ మాట్లాడుతూ స్థానిక 15వ వార్డుకు చెందిన ఆళ్ల భవానీ అనే మహిళ తన భర్త కాయగూరల వ్యాపారం చేసుకుంటాడని వ్యాపారానికి కావాల్సిన తోపుడు బండిని ఇప్పించాలని కోరిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం భవానీ ఇంటికి తోపుడు బండిని తీసుకువెళ్లి అందజే సినట్లు తెలిపారు. అడ్డాల నారయ్య, బెజ్జవరపు నాగరాజు, జోగాడ ఉమామహేశ్వరరావు, మద్దాల శ్రీను, గంటా నరేష్, పాలపర్తి కృపానాథ్, పెచ్చెట్టి కృష్ణాజీ, పిల్లా అప్పాజి, తలువూరి భుజంగరావు పాల్గొన్నారు.